## నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

■ డీవైజీఎం అబ్దుల్ ఖాదర్



మాట్లాడుతున్న డీవైజీఎం అబ్దుల్ ఖాదర్

శ్రీరాంపూర్, అక్టోబర్ 4 : ప్రతీ ఉద్యోగి నిబద్ధతతో వ్యవహరించాలని ఆర్కే-5 గని డీవైజీఎం అబ్దుల్ ఖాదర్ సూచించారు. బుధవారం గనిపై కార్మికులు సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైజీఎం, రీజియన్ సేఫ్టీ జీఎం కే హరినారాయణగుప్తా పాల్గొని, మాట్లాడారు. కార్మికులు రక్షణతో కూడి ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ఈ నెల 31 వరకు స్వచ్ఛతా హీ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గనిని సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్మికులు మద్యానికి బానిసలు కావద్దని, ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. సంస్థ నుంచి పొందే ఆర్థిక మొత్తాలు దుర్వినియోగం చేసుకోకుండా భవిష్యత్‌లో ఉపయోగపడేలా వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆర్కే-5 గనిలో 2ఏ సీం, వైఎన్-11 ప్యానల్ పని స్థలాలను సందర్శించారు. రక్షణ చర్యలు పరిశీలించారు. గని సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, సీనియర్ పీవో రణదీప్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, అండర్ మేనేజర్ రాజేశ్, ఎల్లయ్య, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి ఆర్థికసాయం

శ్రీరాంపూర్, అక్టోబర్ 4 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 గని కార్మికుడు రాపెల్లి శ్రీకాంత్ కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తోటి కార్మికులు విరాళాలుగా సేకరించిన రూ.2,28,316ను బుధవారం గనిపై బాధితుడికి జీఎం సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, మేనేజర్ తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ ఏవీ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా చర్చల ప్రతినిధి వెంగళ కుమారస్వామి, పిట్ కార్యదర్శి ఇప్ప భూమయ్య, అన్ని యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.



బాధితుడికి నగదు అందజేస్తున్న జీఎం సంజీవరెడ్డి

# పునఃధ్రువీకరణకు ప్రజామోదం

■ శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గని ఉత్పత్తి కొనసాగింపునకు అంగీకారం

■ రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ

■ ప్రభావిత కాలనీలు, గ్రామాలు అభివృద్ధి చేయాలని కోరిన నాయకులు, ప్రజలు

■ దేశాభివృద్ధికి ఖనిజ సంపద ముఖ్యం

■ మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్



ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో పాల్గొన్న ప్రజలు, నాయకులు

శ్రీరాంపూర్, అక్టోబర్ 4 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిలో ఉత్పత్తి కొనసాగింపునకు సంబంధించి పునఃధ్రువీకరణకు ప్రజామోదం లభించింది. రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్(ఈఈ) లక్ష్మణ్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంచిర్యాల అదనపు కలెక్టర్ ఎస్ మోతీలాల్ మాట్లాడారు. దేశాభివృద్ధికి ఖనిజ సంపద చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గనుల్లోని ఖనిజ సంపదను వెలికి తీయడంలో భాగంగా ఆర్కే న్యూటెక్ గనికి పునఃధ్రువీకరణ కోసం తెలంగాణ పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు. గనుల ప్రభావిత గ్రామాల ప్రజలు, కాలనీల వాసులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు ఆర్కే న్యూటెక్ గని వల్ల జరిగే నష్టం, వాతావరణ కాలుష్యానికి సంబంధించిన విషయాలు వెల్లడించాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో 19 మంది నాయకులు, కార్మికులు, ప్రభావిత గ్రామాల ప్రజలు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్నవారందరూ న్యూటెక్ గని కొనసాగింపునకు ఆమోదం తెలిపారు. పర్యావరణ శాఖ అధికారులు ప్రజల అభిప్రాయాలు రికార్డు చేశారు. ఈ సమావేశంలో సింగరేణి ఎన్విరాన్‌మెంట్ జీఎం జేవీఎల్ గణపతి, అదనపు మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, పీ రవికిరణ్, డిప్యూటీ మేనేజర్ బాబూరావ్, ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, జీఎం సంజీవరెడ్డి, ఏజెంట్లు ఏవీ రెడ్డి, రాముడు, గోపాల్‌సింగ్, డీవైజీఎం అరవిందరావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ హన్మాన్‌గౌడ్, హెచ్ఎంఎస్ కార్యదర్శి సారయ్య, బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేశ్, సీఐటీయూ కార్యదర్శి భాగ్యరాజ్, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య పాల్గొన్నారు.

### అందరి ఆమోదం సంతోషం..



*శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గని పునఃధ్రువీకరణకు అందరూ ఆమోదించడం సంతోషకరం. గనిలో మిగిలిన 5 లక్షల టన్నుల బొగ్గు నిక్షేపాలు వెలికి తీసేందుకు అనుమతి కోరుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాం. ప్రభుత్వ సంస్థగా సామాజిక బాధ్యతగా సింగరేణి ఉత్పత్తితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నది. ప్రభావిత గ్రామాలు ముదిగుంట రసూల్‌పల్లి, కాన్కూరు, సింగాపూర్, తాళ్లపల్లి, నస్పూర్, ఇందారం, రామారావుపేట గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. ప్రజలు తమ దృష్టికి తీసుకవచ్చిన సమస్యలు, సౌకర్యాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాం. కార్మికులు, కార్మిక కుటుంబాలు, సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం.*

**- సంజీవరెడ్డి, జీఎం, శ్రీరాంపూర్ ఏరియా**

### దేశాభివృద్ధికి బొగ్గు అవసరం..



*శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గని జీవిత కాలం పెంపునకు సంబంధించి పునఃధ్రువీకరణకు టీబీజీకేఎస్ ఆమోదం తెలుపుతున్నది. ఉత్పత్తి, సంక్షేమానికి సంస్థ ప్రాధాన్యతనిస్తున్నది భూగర్భ గనుల ద్వారా ఎలాంటి పర్యావరణానికీ హాని లేదు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి సింగరేణి పాత్ర ఎంతో కీలకంగా ఉంది. తెలంగాణలో సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారంటే అందులో సింగరేణి కార్మికుల కృషి ఎంతగానో ఉన్నది. దేశాభివృద్ధికి బొగ్గు చాలా అవసరం. కార్మికులు కష్టపడి సంస్థను లాభాల్లోకి తీసుకవస్తున్నారు. సీఎం కేసీఆర్ కుడా కార్మికుల కష్టానికి తగిన ఫలితంగా 32 శాతం వాటా ఇస్తూ సంస్థలో భాగస్వాములను చేస్తున్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలి.*

**- సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు, టీబీజీకేఎస్**

### మౌలిక సదుపాయాలు కల్పించాలి..



*శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనిలో ఉత్పత్తి తీయడం వల్ల ఉపరితలంలో పర్యావరణానికి ఎలాంటి ముప్పులేదు. మరిన్ని భూగర్భ గనులు ఏర్పాటు చేసి, ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆర్కే న్యూటెక్ గని పరిసరాల ప్రభావిత గ్రామాల అభివృద్ధికి గని పరిసరాల వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించాలి. గ్రామాల్లో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. కార్మికుల కాలనీల్లో యాజమాన్యం శుద్ధ జలాలు సరఫరా చేయాలి. ఈ న్యూటెక్ గని పునఃధ్రువీకరణకు తమ యూనియన్ ఆమోదం తెలుపుతున్నది. గని ప్రభావిత గ్రామాల అభివృద్ధికి యాజమాన్యం కృషిచేయాలి. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి. సమస్యలు ఉంటే వెనువెంటనే పరిష్కరించాలి.*

**- శంకర్‌రావు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు**

# జాతీయ సంఘాల తీరుతో అన్యాయం

■ టీబీజీకేఎస్ కృషితోనే హక్కుల సాధన

■ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



కార్మికులతో మాట్లాడుతున్న డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 4 : జాతీయ కార్మిక సంఘాల తీరుతో బొగ్గు గని కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ విమర్శించారు. ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో బుధవారం కార్మికులను కలుసుకుని మాట్లాడారు. సింగరేణిలో హక్కులు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దేనని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో వేతనాలు ఇప్పించలేని జాతీయ సంఘాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సింగరేణిలో వేతనాలు ఇప్పించిన ఘనత టీబీజీకేఎస్‌దేనని గుర్తు చేశారు. గతంలో సింగరేణిలో ఈ జాతీయ సంఘాలు గుర్తింపు సంఘాలుగా ఉండి పోగొట్టిన హక్కులతోపాటు 75కు పైగా హక్కులను అమలు చేయించామన్నారు. అందులో కోల్ ఇండియాలో అమలు కాని 18 హక్కులను సింగరేణిలో అమలు చేయించామని గుర్తు చేశారు. ఈ సంఘాలకు గొప్పలు చెప్పుకోవడమే తప్ప హక్కుల సాధనలో చిత్తశుద్ధి ఉండదని ఎద్దేవా చేశారు. గతంలో హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తే తప్ప యాజమాన్యం అమలు చేసేది కాదని పేర్కొన్నారు. కానీ, గడిచిన పదేళ్లుగా సమ్మె సంస్కృతికి చరమ గీతం పాడి హక్కుల సాధనలో ముందున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మల్లికార్జున్, సంపత్ రెడ్డి, ఖాసీం, ఆవుల రాములు, సిరిసెట్టి రాములు, సంతోష్, రాకేశ్, వెంకట్రావ్, అంజయ్య, మహేందర్, శ్రీనివాస్, వెంకటేశ్, అశోక్, రాజేందర్, వినోద్, రాజు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోలిండియాస్థాయిలో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైసీఎంవో

మందమర్రి, అక్టోబర్ 4 : క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించి, కోలిండియాస్థాయిలో సింగరేణి కీర్తిని చాటాలని మందమర్రి ఏరియా కేకే డిస్పెన్సరీ డీవైసీఎంవో నాగేశ్వర్ రావు సూచించారు. డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న 59వ వార్షిక క్రీడల్లో భాగంగా బుధవారం ఔట్‌డోర్ గేమ్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కంపెనీ స్థాయిలో ప్రతిభ చూపి, కోలిండియాలో మందమర్రి ఏరియాకు, సంస్థకు పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రవికుమార్, జనరల్ కెప్టెన్ చిన్నన్న, బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ శ్రీధర్, గ్రౌండ్ ఇన్‌చార్జి నస్పూరి తిరుపతి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు

రామగిరి, అక్టోబర్ 4 : ఆర్జీ-3 ఏరియాలోని సీహెచ్‌పీలో వెల్డర్ బట్టి జయంత్ ఫిబ్రవరిలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా, ఆయన సతీమణి సాహిత్యకు బుధవారం జీఎం కార్యాలయంలో రూ.20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును జీఎం సుధాకర్ రావు అందజేశారు. ఇంజినీర్ ఎలీషా, ఎస్‌వోటూ జీఎం బైద్య, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, పీఎం రవీందర్ రెడ్డి, డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, సునీల్, ప్రసాద్ ఉన్నారు.